సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
monday17th February 2025
Prajalaastram@gmail.com







# గుడ్ టచ్ బ్యాడ్ పై విద్యార్థినిలకు అవగాహన :ఎస్సై బి సతీష్

# భయపడకండి అండగా మేమున్నాం : ఎస్సై సతీష్

## ఎవరు భయపెట్టిన భయపడకండి : ఎస్ఐ సతీష్

చీడికాడ:అస్త్రంప్రతినిధి

విద్యార్థినిలు ఎవరికి భయపడవద్దని అండగా మేమున్నామని చీడికాడ ఎస్సై బి సతీష్ భరోసా కల్పించారు. ఆదివారం చీలికాడ బిసి బాలికల వస్తే గృహం, ఆదర్శ పాఠశాల వసతి గృహంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఆకతాయిలు ఇబ్బంది పెట్టిన, ఎవరైనా విద్యార్థులు యువకులు, ఉపాధ్యాయులు అసభ్యకరంగా ప్రవర్తించిన గుడ్ టచ్ బ్యాడ్ టచ్ చేసిన ఉపాధ్యాయులకు లేదా వస్తు గృహ నిర్వాహకులకు, పోలీసులకు సమాచారం అందించాలని, ఎవరికి భయపడరాదని తెలిపారు. ప్రభుత్వం మీ భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయిస్తుందని మీకు సక్రమంగా భోజనం అందకపోయినా సమస్యల తలెత్తిన అధికారులకు తెలియజేయాలని ఆయన తెలిపారు. మీపై వీక్లీగా ఎవరు ప్రవర్తించిన వెంటనే అధికారులకు తెలపాలని, ఎవరికి భయపడ వద్దని, భయపడితే ఇబ్బందులు పాలు పడక తప్పదన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థినిలను లోబర్చుకునేందుకు అనేక విధాలుగా ఆశలు చూపడం ప్రలోభాలకు గురి చేయడం, భయపెట్టడం చేస్తారని దేనికి భయపడవద్దని ఆయన సూచించారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే మీ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క విద్యార్థిని భవిష్యత్తే లక్ష్యంగా విద్యాభ్యాసం కొనసాగించాలని ఆయన తెలిపారు. నేటి సంతోషం భవిష్యత్తుకు ఇబ్బంది కరం, నేటి కష్టం భవిష్యత్తుకు దోహదం అనే విధంగా ప్రతి ఒక్కరూ భావించాలని, నేడు కష్టపడితే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని, నేడు సంతోషాలకు విలాసాలకు ప్రాధాన్యత ఇస్తే భవిష్యత్తు అంధకారమవుతుందని, మహిళలకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిందని దాన్ని సద్వినియోగ పర్చుకొని భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ శ్యామల, హెడ్ కానిస్టేబుల్ గోవింద్, వాస్తు గృహ నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ ఎర్ర కొండమ్మ ఆలయంలో చోరీ

కొయ్యూరు అస్త్రంప్రతినిధి

కోర్కెలు తీర్చే కల్పవల్లి గిరిజన ప్రాంత ఆరాధ్య దైవం అయిన శ్రీశ్రీశ్రీ ఎర్రకొండమ్మ ఆలయంలో హుండీ శనివారం చోరీకి గురైంది. కొయ్యూరు మండలం శరభన్నపాలెం, నడింపాలెం గ్రామాల మధ్య వెలసిన ఎర్ర కొండమ్మ ఆలయంలో భక్తులు సమర్పించే కానుకుల హుండీ ని గుర్తుతెలియని వ్యక్తులు శనివారం పగలగొట్టి అందులో ఉన్న నగదును దోచుకెళ్లారని ఆలయ పూజారి గ్రామస్తులు తెలిపారు. ఈ ఏడాదిలో మూడోసారి హుండీ చోరీకి గురి కావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఆలయ అభివృద్ధి కమిటీ పటిష్ట చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# జిపిఎస్ వ్యాధితో మహిళ మృతి

ప్రకాశం జిల్లా : అస్త్రం న్యూస్

ప్రకాశం అస్త్రంప్రతినిధి జీబీఎస్ వ్యాధితో ప్రకాశం జిల్లాలో ఓ మహిళ మృతి చెందిన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పందించారు. జీబీఎస్ వ్యాధి పట్ల ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జీబీఎస్ అంటు వ్యాధి కాదని, ఈ వ్యాధికి అన్ని ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని, ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే డాక్టర్లు వెంటనే తగిన వైద్యం అందించాలన్నారు. దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి సమీక్ష చేశారని, ప్రజారోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు.



## స్పందించిన రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి

# ఘనంగా ముగిసిన నందిశ్వరుడు (తీర్థ) మహోత్సవము.

## డుంబ్రి గూడ | అస్త్రం న్యూస్

డుంబ్రిగుడ:అస్త్రంప్రతినిధి

మండల కేంద్రం డుంబ్రిగుడ కొర్ర పంచాయతీ చంపాగూడ గ్రామం లో గల అత్యంతప్రాధాన్యతసంతరించుకున్నశ్రీశ్రీ శ్రీ నందిశ్వరుడు (తీర్థ) మహోత్సవము శనివారము మధ్యాహ్నం మొదలై ఆదివారం ఉదయం ముగిసింది.రెండు రోజులునందిశ్వరుడుఆలయంలోదూప, దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొర్రపంచాయతీసర్పంచ్, అర్జున్,ఎంపిటిసి చిరంజీవి,మండల జనసేన అధ్యక్షుడు దనేశ్వరరావు కొర్ర పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో తీర్థ మహోత్సవము అత్యంత వైభవంగా జరిగింది . మూడురోజుల ముందు నంది పండగ సందర్భంగా వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది.. ఈ పోటీల్లో గెలుపొందిన ముగ్గురు విజేతలకు రూ. 10వేలు,రూ.7వేలు,రూ.5వేలు,చొప్పున నగదు బహుమతులను స్థానిక సర్పంచ్ అర్జున్ చేతుల మీదుగా అందజేశారు. ఉత్సవాలను పురస్కరించుకొని నంది ఆలయ సమీపంలోని ఒరిసా ఒరియా నాటకం తో పాటుగా 'డాన్స్ బేబీ డాన్స్' దింసా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు భారీ లైటింగ్ తో పాటు భారీ మందుగుండు సామాగ్రి, కోలాటాలు,మంగళ వాయిద్యాలు తో అత్యంతవైభవంగాజరిగింది.జాతరరోజు భారీ సంఖ్యలో భక్తులు, బంధువులు, పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి రావడంతో కొర్ర పంచాయతీ గ్రామాలు రద్దీగా మారాయి . ఉత్సవాలు ముగింపు సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై పంపినాయుడు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కొర్ర పంచాయతీ వైస్ సర్పంచ్ మాలిక్, బాలరాజు, కోడలరావు, అప్పారావు, పోతురాజు,యువకులు ప్రజాలు పాల్గొన్నారు.

## రసవత్తరంగా సాగిన వాలీబాల్ పోటీలు.



## గుడి ఆవరణలో గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు.



# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్

### ఎర్రగొండపాలెం : అస్త్రం ప్రతినిధి

పొదిలికొనకలమిట్లసమీపానంలోద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తి అదుపుతప్పి బోల్తా పడింది. నేపథంలోనేఎర్రగొండపాలెంశాసనసభ్యులుతాటిపర్తి చంద్రశేఖర్ ఒంగోలు వెళ్తున్న నేపథ్యంలో ద్విచక్ర వాహనంపై కింద పడిన వ్యక్తిని చూసి మానవత్వం చాటుకున్నాడు. దీంతో స్పృహ కోల్పోయిన వ్యక్తికి మంచినీళ్లు అందించి 108 వాహనానికి సమాచారం అందించిప్రభుత్వవైద్యశాలకుతరలించారు.దీంతోఆ ప్రదేశాల్లో ఉన్న ప్రజలు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్కుఅభినందనలుతెలిపారు



# రూరల్ బిజెపి మండల కమిటీ అధ్యక్షురాలిగా సునీత

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి

కొవ్వూరు నియోజకవర్గ బిజెపి రూరల్ మండలం కమిటీ అధ్యక్షులుగా డేగల సునీత నియమించబడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర హాజరై నూతన కమిటీ సభ్యులకు దిశా నిర్దేశసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని క్షేత్ర స్థాయిలో బలపడేలా అందరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కోడూరి లక్ష్మీనారాయణ , కొవ్వూరు నియోజవర్గ కన్వీనర్ మాట్ల ఆంజనేయులుముప్పరాజు శ్రీను , పోణంగి పవన్ , చౌటిపల్లి బాబ్జీ, శివ కృష్ణనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జి జి హెచ్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ ప్రొఫెసర్ ముక్కు కవితకు అరుదైన పురస్కారం.

గుంటూరు జి జి హెచ్ గ్యాస్ట్రో ఎన్టిరాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ముక్కు కవిత కు అరుదైన పురస్కారం లభించింది.టైమ్స్ నెట్వర్క్ ఇండియా హెల్త్ కేర్ అవార్డ్స్ 2025 ఆరోగ్య సంరక్షణ రంగంలో గణనీయమైన కృషి చేసినందుకు మార్గదర్శకులను గుర్తించి సత్కారం చేస్తోంది.టైమ్స్ నెట్వర్క్ ఇండియాహెల్త్కేర్అవార్డులనుఫిబ్రవరి16, 2025న విశాఖలో నిర్వహించారు.ఆరోగ్య సంరక్షణభవిష్యత్తును రూపొందించడంలో మెరుగైనపాత్రవహించిగణనీయమైనకృషి చేసినందుకు గాను డాక్టర్ కవిత కి కేంద్ర మంత్రి కింజరాపు రామమోహన్ నాయుడు చేతులమీదుగాఅవార్డుఅందజేశారు.




## కొవ్వూరు బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి కొవ్వూరు పట్టణంలోపరిమి రామారాయుడు కళ్యాణ మండపంలో కొవ్వూరు పట్టణంలో బిజెపి పట్టణ శాఖ నూతన కార్యవర్గ ఎన్నికల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు సలాది సందీప్ కుమార్ సభకు అధ్యక్షత వహించారు. పట్టణ అధ్యక్షునిగా సలాది సందీప్ కుమార్, జనరల్ సెక్రటరీగాతురగ విజయభాస్కరరావు, ఉపాధ్యక్షులుగా చెరుకూరి సాయిరాజు, పసలపూడి అరుణ,పల్లా సత్తిబాబు, కార్యదర్శులుగా బాలదారి చక్రపాణి,గోవింద రాణా ప్రతాప్,జెరాజ్కమల్,ఆర్వెంకటలక్ష్మి,పిక్కీఅంజలి, ఎస్సీ మోర్చా అధ్యక్షునిగామల్లవరపు కృష్ణ , పట్టణ యువమోర్చాఅధ్యక్షునిగాఅడ్డూరి సత్యనారాయణ నుఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలోముఖ్యఅతిథిగా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిమి రాధాకృష్ణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నీరుకొండ సూర్యనారాయణ కొవ్వూరు నియోజవర్గ కన్వీనర్ మాటలు ఆంజనేయులు కో-కన్వీనర్ బీవీ ముత్యాల రావు , బిజెపి పట్టణ తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రికృష్ణనాయకులుకార్యకర్తలుపాల్గొన్నారు.